ప్రజాశక్తి
శనివారం 24 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

పోలీస్‌స్టేషన్‌లో ఉన్న వినోద్

పోలీసుల అదుపులో ప్రజాసంఘాల నేతలు

సిఎం పర్యటన నేపథ్యంలో అక్రమ అరెస్టులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఒంగోలు పర్యటన నేపథ్యంలో పలువురు ప్రజాసంఘాల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేష్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావును టూటౌన్ పోలీసులు గురువారం రాత్రి అదుపులోకి తీసుకొని తరువాత వదిలేశారు. మళ్లీ శుక్రవారం ఉదయం అదుపులోకి తీసుకొని సాయంత్రం వరకు పోలీసు స్టేషన్‌లోనే నిర్బంధించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వినోద్‌ను కూడా వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం ఉదయం అదుపులోకి తీసుకొని.. సాయంత్రం విడిచి పెట్టారు. ఓ వైపు ముఖ్యమంత్రి పర్యటన కోసం ఒంగోలు నగరం, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వందలాది బస్సులు ఏర్పాటు చేసి జనాన్ని తరలించారు. మరో వైపు జనం కోసం పనిచేసే పలువురు ప్రజా సంఘాల నాయకులను అదుపులోకి తీసుకుంటున్నారు. సిఎం పర్యటనకు వ్యతిరేకంగా ఎలాంటి కార్యక్రమాలు చేయరాదని.. పలువురు ప్రజా సంఘాల నాయకులకు హెచ్చరికలు చేశారు.

ఇంటి పట్టాలు అందజేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

సిఎం సభకు హాజరైన జనం

మహిళలను మిలీయనీర్స్‌ను చేస్తున్నాం..

- సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతే లక్ష్యం
- ప్రతి అడుగూ పేదల అభ్యున్నతి కోసమే..
- ఆప్షన్-3లో ప్రభుత్వమే ఇల్లు కట్టిస్తుంది..
- పట్టాల పంపిణీలో సిఎం జగన్మోహన్‌రెడ్డి వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో అక్క చెల్లెమ్మల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మహిళలను మిలీనియర్స్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. చరిత్రలోనే తొలిసారి పేదలకు ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ అందజేసి తద్వారా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తున్నామన్నారు. 'పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయం ఉండకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని సిఎం వెల్లడించారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అర్హులైన 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు ఇంటి

సభలో మాట్లాడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

స్థలాల కోసం ప్రభుత్వం మల్లేశ్వరపురం, ఎన్.అగ్రహారం, యరజర్ల, వెంగముక్కపాలెం గ్రామాల్లో 536.11 ఎకరాలను భూసేకరణ ద్వారా సమీకరించి రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్స్ సిఎం అందజేశారు. తొలుత ఇళ్లస్థలాల పైలాన్‌ను, ఒంగోలు తాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి సిఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ భూమి కొనుగోలు, జగనన్న టౌన్ షిప్‌ల అభివద్ధికి రూ.210 కోట్లు, లే అవుట్ల అభివద్ధికి రూ. 21.33 కోట్లు కేటాయించినట్లు వివరించారు.

విప్లవాత్మక మార్పులు

నాడు- నేడు కార్యక్రమంతో విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చినట్లు సిఎం జగన్ తెలిపారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తుండటంతో పాటు చికిత్స కోసం వెయ్యి రూపాయలు దాటితే ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తూ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచినట్లు వివరించారు. ఎక్కువ వ్యాధులను ▶ 3లో

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఎస్‌కెఎం, రైతుసంఘాల నాయకులు

రైతులపై కాల్పులకు నిరసనగా

బ్లాక్ డే..

పాల్గొన్న ఎస్‌కెఎం, రైతు సంఘాల నేతలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రైతులపై జరిపిన కాల్పులకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం బ్లాక్‌డే పాటించారు. రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆందోళన చేస్తున్న రైతాంగంపై హర్యానా పోలీసులు కాల్పులు జరపగా శుభకిరణ్ సింగ్‌స అనే రైతు మరణించగా, అనేక మంది రైతులు తీవ్రంగా గాయపడ్డారు. నరేంద్ర మోడీ రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా ఈనెల 23న బ్లాక్ డే పాటించాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బ్లాక్ డే చేపట్టారు. కార్యక్రమానికి చుంచు శేషయ్య, పి.వెంకటరావు, వీరారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ రైతు పండించే పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, స్వామినాథన్ సిఫారసుల ప్రకారం సి2 ప్లస్ 50 శాతం కలిపి ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు వీరారెడ్డి, అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ప్రగతిశీల మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి బి.పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె మాబు, వి.బాలకోటయ్య, పెంట్యాల హనుమంతరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, జివి వెంకటేశ్వర్లు, ఏఐటియుసి నాయకులు పివిఆర్ చౌదరి, రైతు కూలి సంఘం జిల్లా నాయకులు ఎస్. లలిత కుమారి, ఏఐఎఫ్‌టియు నాయకులు ఎంఎస్ సాయి పాల్గొన్నారు.

ఖానాగంత చేపలు

సముద్ర వేటకు వెళితే..

బోటంతా ఖానాగంత చేపలే..

నాడు రూ.120..

నేడు రూ.80 మాత్రమే..

▶ 8లో

వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేయాలి

జేసీ శ్రీధర్

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అన్ని వ్యవసాయ అనుబంధ పథకాలపై సచివాలయ స్థాయిలో అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. రైతులకు క్షేత్రస్థాయిలో సలహాలు సూచనలు ఇచ్చి వ్యవసాయ రంగాన్ని లాభ సాటిగా చేయాలని తెలిపారు. జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం స్పందన హాల్లో జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. వ్యవసాయ సలహా మండలి సమావేశాలను గ్రామ మండల స్థాయిలో సమర్థవంతంగా నిర్వహించి రైతులకు నెలకొన్న సందేహాలను పరిష్కరించాలని తెలిపారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దశరథ రామరాజు మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి కాలువలు మురుగునీటి కాలువల నిర్వహణకు అవసరమైన ప్రతిపాదనలు ముందుగానే ప్రభుత్వానికి పంపించాలన్నారు. రాబోవు ఖరీఫ్ సీజన్‌కు రాబోవు ఖరీఫ్ సీజన్‌కు ముందుగా కాలువలు బాగు చేసుకోవడం ద్వారా సాగునీటి సమస్య జిల్లాలో ఉత్పన్నం కాకుండా ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఉద్యాన శాఖాధికారి పి. జెనెమ్మ మాట్లాడుతూ జిల్లాలో 21,326 హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు చేస్తున్నారని తెలిపారు. సమగ్ర అభివద్ధి పథకం నుండి పండ్లు, పూలు, కూరగాయల తోటలకు విస్తీర్ణ పథకం, రాష్ట్రీయ కషి వికాస్ యోజన కింద శాశ్వత పందిళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా బిందు తుంపర సేద్యం పథకం ద్వారా రైతు పొలాల్లో మిరప, మొక్కజొన్న, వేరుశనగ, అరటి, పసుపు పంటలకు రాయితీ ఇవ్వటం జరిగిందన్నారు. బిందు సేద్యం ద్వారా 50 శాతం నీరు 60 శాతం విద్యుత్ ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం. విజయనిర్మల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి లీడ్ బ్యాంక్ మేనేజరు శివకష్ణ, జిల్లా సూక్ష్మనీటి పథకాల అధికారి రమణ పాల్గొన్నారు.

502 మందికి వైద్య సేవలు

వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పి గుడిపాడు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 502 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచి కే పుష్ప ఎంపీటీసీ టి సుజాత ప్రారంభించారు. ఈ శిబిరంలో సంతనూతపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ పి హరిణి, ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ సాయిప్రతాప్, కంటి వైద్య నిపుణులు కే రాజీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సచివాలయ కార్యదర్శులు కే రాధిక, పి మీర, అంగన్‌వాడీ కార్యకర్తలు రమణమ్మ, నాగలక్ష్మి, అనంతలక్ష్మి, సిహెచ్‌ఓ ఆర్ ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

<u>పత్రికా ప్రకటన</u>

మహారాజశ్రీ ప్రకాశం జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జివారి కోర్టులో, ఒంగోలు.

IA No : 85/2022

OS No : 14/2013

పూలకందం బద్దిరెడ్డి ....పిటిషనర్

మరియు

పఠాన్ బాబూ ఖాన్ వగైరాలు ... రెస్పాండెంట్స్

To

R8 పఠాన్ మస్తాన్ బి భర్త బాబూ ఖాన్

R9, పఠాన్ ఖాదర్ బి భర్త లేట్ మౌలాలి

R10, పఠాన్ ఇమామ్ బాజీ తండ్రి లేట్ మౌలాలి

R11, పఠాన్ సుహానా తండ్రి లేట్ మౌలాలి

పై తెలిపిన R:8 నుండి R:11 వారల నివాసము ఇంకొల్లు గ్రామము, ప్రకాశం జిల్లా

(ప్రస్తుతము బాపట్ల జిల్లా)

నోటీసు

పై నెంబరు పిటిషనులో 8 నుండి 11 రెస్పాండెంట్స్ కు నోటీసు నిమిత్తం తేది. 07-03-2024 కి వాయిదా అయిఉన్నది. కావున ఆ రోజు ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయముగా కానీ, అడ్వొకేటు ద్వారాకాని, పై కోర్టువారి ఎదుట హాజరు ఓఅయి మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

// కోర్టువారి అనుమతితో //

ఒంగోలు

తేది : 23-02-2024. ఇట్లు

పరుచూరి లక్ష్మీకుమారి

పువ్వాడ సింగయ్య

M.రవీంద్రనాథ్ రెడ్డి

పిటిషనర్ తరుపు న్యాయవాదులు, ఒంగోలు.

ప్రతివాదికి నోటీసు

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం.646/2021

ఎ.ఎస్.నెం.12/2019

ఓ.ఎస్.నెం.56/2013

గంటా ప్రశాంతి,& అదర్స్ – పిటిషనర్స్/అప్పిలెంట్స్

వర్సెస్

పైడిపోగు నిర్మల (డైడ్)

& అదర్స్ – రెస్పాండెంట్స్/రెస్పాండెంట్స్

టు,

1. **తాటిపర్తి దృవితానంద,** తండ్రి **చంద్రకిరణ్** (5వ ప్రతివాది) పెంటికోస్టల్ చర్చిలైన్, Near ABM హైస్కూల్ కాంపౌండ్, కనిగిరి టౌన్, ప్రకాశం జిల్లా.
2. **తాటిపర్తి ఉదయ కిరణ్,** తండ్రి **మహానందం** (7వ ప్రతివాది) పెంటికోస్టల్ చర్చిలైన్, Near ABM హైస్కూల్ కాంపౌండ్ కనిగిరి టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో పిటిషనరు పిటిషను దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం **తేది:27-02-2024** దినమునకు వాయిదా అయివున్నది. కావున మీరు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల **తే27-02-2024దిన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గానీ, లాయరు గారి ద్వారా గానీ తెలియచేసుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 27-02-2024

// కోర్టువారి ఉత్తర్వులతో //

కొత్తూరి హరి కోటేశ్వర రావు

అడ్వకేట్, కందుకూరు

సెల్: **9849889024**

ప్రతివాదికి నోటీసు

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం.645/2021

ఎ.ఎస్.నెం.11/2019

ఓ.ఎస్.నెం.49/2013

గంటా ప్రశాంతి – పిటిషనర్ / అప్పిలెంట్

వర్సెస్

పైడిపోగు నిర్మల (డైడ్)

& అదర్స్ – రెస్పాండెంట్స్/రెస్పాండెంట్స్

టు,

1. **తాటిపర్తి దృవితానంద,** తండ్రి **చంద్రకిరణ్** (5వ ప్రతివాది) పెంటికోస్టల్ చర్చిలైన్, Near ABM హైస్కూల్ కాంపౌండ్, కనిగిరి టౌన్, ప్రకాశం జిల్లా.
2. **తాటిపర్తి ఉదయ కిరణ్,** తండ్రి **మహానందం** (7వ ప్రతివాది) పెంటికోస్టల్ చర్చిలైన్, Near ABM హైస్కూల్ కాంపౌండ్ కనిగిరి టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో పిటిషనరు పిటిషను దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం **తేది:27-02-2024** దినమునకు వాయిదా అయివున్నది. కావున మీరు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల **తే27-02-2024దిన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గానీ, లాయరు గారి ద్వారా గానీ తెలియచేసుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 27-02-2024

// కోర్టువారి ఉత్తర్వులతో //

కొత్తూరి హరి కోటేశ్వర రావు

అడ్వకేట్, కందుకూరు

సెల్: **9849889024**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: ONGOLE

DISPUTE NO- 9/2023

BETWEEN:

M/s Punnami Chit Funds Private Limited, DARSI Branch, Rep.by its (Foreman) .... DISPUTANT

Vs

1)Battula mallikarjuna reddy S/o Kesava Reddy aged about 53 years, H.No. 106-4-7-38, Javahar Nagar Colony, Markapur, Prakasam (Dt) Cell-9440616347

2)Battula Srinivasa Reddy S/o B.Kesava Reddy aged about 61 years, H.No. 10-467B, Vijaya Talkies Road, Near Vivekananda School, Markapur, Prakasam (dt) Cell- 9440616347

3)Seelam Venkata Reddy S/o S.Narayana Reddy aged about 51 years, R/o. Darimadugu, Markapur (Rural), Prakasam (dt)

4)Battula Raghunatha Reddy S/o Battula Mallikarjuna Rddy, aged about 34 years, H.No. 10-467B, Vijaya Talkies Road, Near Vivekananda School, Markapur, Prakasam (dt)- and he is present working as a agency Bajaj electrician distribution Markapur Town.

5)Battula Harish Reddy S/o Battula Mallikarjuna Reddy, aged about 32 years, H.No. 10-467B, Vijaya Talkies Road, Near Vivekananda School, Markapur, Prakasam (dt)- and he is present working as a own business Sai Krishna Weigh Bridge beside high way, Rayavaram Village, Markapur (MD) Prakasam (Dt) Opponent No-4 and 5 is the L.R.s of Opponent No.2. ..... Opponents

<u>PUBLICATION NOTICE</u>

Please take notice that the Disputant instituted the above suit for recovery of a sum of Rs: 3,11,571-00/- with subsequent interest and cost and the matter stands posted to on 05-03-2023 time 10:30 A.M. for your appearance on the day you may appear personally before the Honourable Duputy Registrar of chist Ongole. Failing which the suit will be heard and determined in your absence Exparte As per law.

PLACE: Ongole

(By Deputy Registrar of Chits Order)

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No. 179/2022 in O.S. No. 11/2017	I.A No. 180/2022 in O.S. No. 11/2017	I.A No. 181/2022 in O.S. No. 11/2017

బేతంశెట్టికాశమ్మ @ పెదకాశమ్మ & అదర్స్ ..పిటిషనర్స్/వాదులు

వర్సెస్

బేతంశెట్టి చిన్న గురవయ్య & అదర్స్ ..రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To:

R5: అంకూల గురవమ్మ,

W/o. వెంకట నరసయ్య,

R/o. బేస్తవారిపేట పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా.

మీకు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయచున్నారు. అందువలన మీకు నోటీసు జారీ నిమిత్తము శ్రీ కోర్టు వారు **తే.26-03-2024** న ఉదయం గం॥10-30 నిముషములకు, పై కోర్టులో స్వయంగా గాని, లేక ఏజెంటు ద్వారా హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలసినది. లేని ఎడల మీ పరోక్షము తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 26-03-2024

ఇట్లు

శ్రీ జి.టి. శివశర్మ

వాది తరుపు అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.

స్థలం: దరిశి

తేది: **23-02-2024**

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-మార్కాపురం

గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్, విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం జిల్లా స్థాయి సదస్సు జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం బాలకాశి, సివి మంజునాథ్ మాట్లాడుతూ సచివాలయ ఉన్నతాధికారులు ఇందులో పనిచేస్తున్న 18 శాఖల ఉద్యోగుల పనితీరును పర్యవేక్షిస్తూ వారి సమస్యలను కూడా తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉన్నారని అయితే ఒక్క ఎనర్జీ సెక్రటరీలను విస్మరించి వారి బ్రతుకులను గాలిలో దీపాలుగా మార్చివేస్తున్నారని అన్నారు.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

<u>O.S.No.18/2015</u>

గ్రామపంచాయతీ దరిశి ...వాది

Vs

మారం ప్రజ్ఞాభారతి వగైరా ... ప్రతివాదులు

To

D14 గుంజా చిన్న వెంకట సుబ్బులు

D/o వెంకటేశ్వర్లు

మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులను పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేదీ.26-03-2024 దిన వాయిదా వేసిఉన్నారు. కావున మీరు 26-03-2024 దిన స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడనని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా తేది : 26.03.2024

ఇట్లు

వి.రంగా, బి.ఎ.బి.యల్

దరిశి, ప్రకాశం జిల్లా.

సెల్.9849567355

గ్రామ పంచాయతీ కార్యాలయము

సింగరాయకొండ - సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా

టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:01/2024 **తేది :23-02-2024**

ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం సింగరాయకొండ గ్రామ పంచాయతీ కి 2023 – 2024 సంవత్సరమునకు కావలసిన ఈ క్రింది తెలిపిన వస్తువులు సప్లై చేయుటకు తేది 28-02-2024 సాయంత్రం 3-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్ డిపాజిట్ ఈ కార్యాలయంలో చెల్లించి టెండరుకు జతపరచవలయును. డిపాజిట్ చెల్లించని టెండర్లు అనుమతించబడవు. ఇతర వివరములు కార్యాలయము పనివేళలయందు తెలుసుకొనవచ్చును. టెండరు ఒకటిగాని, అన్ని గాని రద్దు చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారికి అధికారము కలదు.

వ.నెం	వివరము	ధరావత్తు
1.	2023 -2024 సంవత్సరమునకు కావలసిన PH సామానులు సప్లై చేయుట	1000/-
2.	2023 -2024 సంవత్సరమునకు కావలసిన PH సిబ్బందికి బట్టలు వగైరాలు సప్లై చేయుట	500/-
3.	2023 -2024 సంవత్సరమునకు కావలసిన కరెంట్ సామానులు సప్లై చేయుట	500/-

గమనిక : 1. గ్రామ పంచాయతీ సిబ్బంది జీతములు, కరెంట్ బిల్లులు చెల్లించిన తదుపరి మాత్రమే బిల్లులు చెల్లించబడును.

2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి మాత్రమే బిల్లులు చెల్లించబడును. వడ్డీలు చెల్లించబడవు.

సం//- జె.వి రామకోటయ్య

పంచాయతీ కార్యదర్శి

గ్రామ పంచాయతీ, సింగరాయకొండ

ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు

'ఇ' ప్రొక్యూర్ మెంట్ టెండర్ నోటీస్ నెం.

1403/2023-24 నుండి 1406/2023-24 వరకు, తేది 23-02-2024.

1. మొత్తం పనుల సంఖ్య : 4
2. మొత్తం పనుల అంచనా విలువ : రూ 71.70లక్షలు
3. 'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది : 24-02-2024 సాయంత్రం 4 గం. నుండి.
4. 'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది : 27-02-2024 సాయంత్రం 4 గం. ల వరకు.
5. 'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో ఆన్ లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేదీ మరియు సమయము : 27-02-2024 సాయంత్రం 4-15 గం.ల వరకు.
6. ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము : 27-02-2024 సాయంత్రం 4-30 గం.లకు.

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా.

www.apeprocurement.gov.in

వివరములకు : 98499 06599

సం//

కమీషనర్

ఒంగోలు నగరపాలక సంస్థ.

<u>జనరల్ నోటీసు</u>

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

<u>సక్సేషన్ ఓ.పి.నెం: 1/2024</u>

Between:-

PALAPARTHI SAMPURN AMMA W/O.,BHUSHI REDDY ,R/O. KOTTAPALEM , PARCHUR [M]....PETITIONER

Vs

1. THE BRANCH MANAGER, ANDHRA BANK NOW IT WAS MERGED WITH UNION BANK OF INDIA, NARASAYAPALEM BRANCH, NARASAYAPALEM [V]-BAPATLA [M]-BAPATLA DIST.
2. THE BRANCH MANAGER, STATE BANK OF INDIA, PARCHUR BRANCH, PARCHUR [V] & [M], BAPATLA DISTRICT, PARCHUR DMC

......RESPONDENTS

పై నంబరు లోని పీటీషనర్ పాలపర్తి సంపూర్ణమ్మ యొక్క తల్లి లంకా అప్పమ్మ గారు, W/o. అక్కిరెడ్డి, R/o. కొత్తపాలెం, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా మరియు వారి సోదరి కల్లం వీరకుమారి, W/o కల్లం సదాశివానంద రెడ్డి @ సాంబిరెడ్డి, R/o. కొత్తపాలెం, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా అను వారు పిటిషన్ షెడ్యూల్ దాఖలా 1 to 5 బ్యాంక్ డిపాజిట్లను అనగా [1] Fixed Deposit Bond No: 083605/- dt. 23-06-2007/Rs. 9,677/- after maturity the deposit amount is Rs. 29,976-00 [2] Kalpatharuvu Fixed Deposit No: 083604/dt.23-06-2007/Rs.36,729/- after maturity the deposit amount is Rs. 86, 044-00 [3] Navasakthi Fixed Deposit No:260304/dt.08-03-2014/Rs.60,000-00 after maturity the deposit amount is Rs. 66,902-00 [4] Kalpatharuvu Fixed Deposit No:260727/dt.29-04- 2015/ Rs.1,00,000-00 after maturity the deposit amount is Rs .1,08,775-00 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నరసాయపాలెం బ్రాంచ్ లోను మరియు [5] Term Deposit No: 0903896/dt.07-05-2008/Rs. 80,000-00 after maturity the deposit amount is Rs. 1,45,972-00 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పర్చూరు బ్రాంచ్ నందు కలిగివుండి Total Amount Rs. 4, 37,669-00 గా వుండగా కల్లం వీరకుమారి గారు 20-12-2016 మరియు లంకా అప్పమ్మ గారు 07-09-2017 తేదిన యెటువంటి వ్రాతకోతలు లేకుండా చనిపోయినందున వారి ఇద్దరికీ పిటిషనర్ అయిన పాలపర్తి సంపూర్ణమ్మ గారు ఒక్కరే వారసురాలు అయివున్నదనియు ఆమె తప్ప ఇతర వారసులెవ్వరు లేరనీయు పైన కనపరిచిన డిపాజిట్ల డబ్బులను పొందుటకు బ్యాంక్ వారిని సంప్రదించగా, పై తెలిపిన రెండు బ్యాంక్ ల వారు శ్రీ కోర్టు వారి నుండి Succession Certificate దాఖలు చేయమని కోరగా సదరు సక్సేషన్ సర్టిఫికేట్ పొందుటకుగాను పిటిషనర్ ఈ SOP NO:1/2024 దాఖలు చేసి యున్నారు. కావున ఈ విషయమై అభ్యంతరములు కోరుచు శ్రీ కోర్టు వారు దావాను 06-03-2024 తేదీకి వాయిదా వేసి యున్నారు. కనుక ఈ విషయమై యెవరికైనా యెట్టి అభ్యంతరములు వున్న యెడల శ్రీ కోర్టు వారికి తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

పర్చూరు,

తేదీ : 12-02-2024

వాయిదా :06-03-2024

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

ఇట్లు,

- మేకల రవీంద్రనాథ్ రెడ్డి

(సెల్ : 9866204162)

- సజ్జా శ్రీనివాసరావు

(సెల్ : 81253536 95)

- తులసి రాజేష్

(సెల్ : 8977344127)

- షేక్ రేష్మా

(సెల్: 7330975916)

పిటిషనర్ తరపు న్యాయవాదులు

పర్చూరు, బాపట్ల జిల్లా.

ఆటోను ఢీకొన్న లారీ..

- ఆరుగురికి గాయాలు
- మిరప కాయల కోతకు వెళ్తుండగా శ్రీశైలం ఘాట్‌రోడ్డులో ఘటన

గాయపడిన మహిళ

క్షతగాత్రురాలికి వైద్యసేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మిరపకాయల కూలీలతో వెళ్తు ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని బోడే నాయక్ తండా (చట్టుతండా) వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరా ప్రకారం...శ్రీశైలం నుంచి దోర్నాల వస్తున్న లారీ ముందువెళ్తున్న ఆటోను ఓవర్ టేక్ చేసే సమయంలో ఢీకొంది. దీంతో ఆటో బోల్తా కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న భూమని వెంకటేశం, జల్లా నాగలక్ష్మి, కుడుముల సాయిరాం, కుడుముల మల్లిక, భూమని నాగమ్మ, భూమని అంకమ్మ గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలను మిలీనియర్స్‌ను చేస్తున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

ఆరోగ్యశ్రీలో కవర్ అయ్యేలా ప్రొసీజర్లను 3,300కు పెంచామన్నారు. పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశ్యంతో ఆంగ్ల విద్యను తీసుకొచ్చినట్లు తెలిపారు.

మాయలోడు చంద్రబాబు

పేద వర్గాలకు ఇళ్ల నిర్మాణం చేయలేదని, రైతులకు బేషరతుగా పూర్తిగా రుణమాఫీ చేస్తానని మోసం చేసిన ఈ మాయలోడు ఏ జంకూ గొంకూ లేకుండా ఇప్పటికీ ఈ రాష్ట్ర రాజకీయాల్లో ఉండటం కంటే దారుణం మరొకటి ఉండదని చంద్రబాబునుద్దేశించి జగన్ వ్యాఖ్యానించారు. పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు మొదటి సంతకంతోనే రుణాలుమాఫీ చేస్తానని ఒక్క రూపాయి కూడా మాఫీ చేయని చంద్రబాబుకు ప్రజలే గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ప్రజలు తనను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మడం లేదని తెలిసినా, నిస్సిగ్గుగా మళ్లీ ఎన్నికలొచ్చేసరికి కొత్త మేనిఫెస్టో తెచ్చి ప్రతి ఇంటికీ కేజీ బంగారం, బెంజ్ కారు కొనిస్తానంటూ చంద్రబాబు ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

ఆప్షన్-3తో ప్రభుత్వమే ఇల్లు కట్టిస్తుంది..

అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా దేశంలో ఎక్కడా లేని విధంగా 71,811 ఎకరాల్లో 31.19 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఉచితంగా ఇళ్ల పట్టాల పంపిణీ చేశామని సిఎం తెలిపారు. ఒక్కోప్లాట్ విలువ ప్రాంతాన్ని బట్టి రూ.2.5 లక్షల నుంచి రూ.15 లక్షల దాకా పలుకుతుందన్నారు. యూనిట్‌కు రూ.1.80 లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి అందిస్తూనే.. మరోవైపు పావలా వడ్డీకి రూ.35 వేలు చొప్పున బ్యాంకు రుణం అందిస్తున్నామన్నారు. దీంతో పాటు ఉచితంగా ఇసుక ఇవ్వడం ద్వారా రూ.15 వేలు, సిమెంట్, స్టీల్, మెటల్ ఫ్రేమ్స్,ఇతర నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరకే అందించడంతో ఇంకో రూ.40 వేల మేర లబ్ధి చేకూరుతుందన్నారు. ఆప్షన్-3 కలెక్టర్ వద్ద ఉందని, లబ్ధిదారులకు ఇళ్లు కట్టుకోలేమని చెబితే రాష్ట్ర ప్రభుత్వం ఆ మొత్తాన్ని భరించి ఇళ్ళు నిర్మించి ఇస్తుందన్నారు. రాష్ట్రంలో మంచి జరిగిందని భావిస్తే రానున్న ఎన్నికలలో వైసిపికే ఓట్లు వేయాలని కోరారు.

20,840 మందికి కన్వేయన్స్ డీడ్స్

నవరత్నాలు- పేదలందరికి ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 96,404 ఇళ్ల పట్టాలు మంజూరు చేయగా, 74 వేల ఇళ్ళు మంజూరు చేసినట్లు కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. 49 వేల ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో వున్నాయన్నారు. ఒంగోలు అర్బన్ కు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా 20,840 అర్హులైన పేదలకు ఇంటి స్థలాల కన్వేయన్స్ డీడ్ అందించామన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి భూహక్కుపత్రాలను సిఎం అందజేశారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి నంది ప్రతిమను బహూకరించి సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్, సెర్ప్ సిఇఒ ఎఎమ్‌డి ఇంతియాజ్, సిఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎమ్మెల్సీలు పోతుల సునీత, తూమాటి మాధవరావు, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, చీరాల, సంతనూతలపాడు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు ఎమ్మెల్యేలు కరణం బలరామకృష్ణమూర్తి, టిజెసుధాకర్ బాబు, కె.నాగార్జున రెడ్డి, బుర్రా మధుసూదన యాదవ్, అన్నా రాంబాబు, వై.పాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్, చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేశ్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, లిడ్ క్యాప్ ఛైర్మన్ కాకుమాను రాజశేఖర్, మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కె.కనకారావు, సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకరరావు, కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, జెసి ఆర్.గోపాలకృష్ణ, ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ మేయర్లు వెలనాటి మాధవరావు, వేమూరి సూర్యనారాయణ, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నీరు సరిగా రాని డీప్ బోరు

వేసవికి ముందే నీటి కష్టాలు

- మొరాయిస్తున్న డీప్‌బోర్లు
- ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా నిలిపివేత
- ప్రజలకు తప్పని కష్టాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో వేసవికి ముందే నీటి కష్టాలు మొదలయ్యాయి. ప్రతి పంచాయతీ పరిధిలో ఐదు నుంచి పది డీప్‌బోర్లు ఉన్నాయి. భూగర్భ జలమట్టం పడిపోవడంతో డీప్‌బోర్లు ఒట్టిపోయాయి. ఒకటి,రెండు బోర్లలో నీరు వస్తుంది. పని చేస్తున్న బోర్లలోను అరకొర నీరు వస్తుంది. బిందె నిండాలంటే గంట సమయం పడుతోంది. దీనికి తోడు కరెంట్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు తీస్తారో తెలియని పరిస్థితి. ఫలితంగా ఒక్కో కుటుంబానికి రెండు బిందెల నీళ్లు రావడమే గగనంగా మారుతోంది. నీటి ట్యాంకర్లను ఈ నెల ఒకటో తేదీ నుంచి నిలిపివేశారు. దీంతో వేసవికాలం రాకముందే తాగునీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. గుక్కెడు నీటి కోసం గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని దళిత వాడల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. నీటి సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. ఇది ఎన్నికల సీజన్ కావడంతో నేతలు నీళ్ల తోలుతామంటూ హామీలు ఇస్తున్నారే తప్ప కార్యరూపం దాల్చడం లేదు. అక్కడక్కడా నీళ్ల తోలుతున్నా మండల వ్యాప్తంగాపరిస్థితి ఇబ్బందిగా ఉంది. ఇప్పుడే నీటి కష్టాలు మొదలైతే వేసవిలో మరింత ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. నీటి కష్టాలు తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందజేత

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో డిగ్రీ, ఆ పై కోర్సులు చదువుతున్న ఐదుగురు వికలాంగ విద్యార్థులకు సుమారు రూ.2 లక్షలు విలువైన లాప్‌టాప్‌లను శుక్రవారం బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అందచేశారు. బాపట్ల జిల్లా విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజర్ జి. అర్చన ఆధ్వర్యంలో బాపట్ల కలెక్టర్ ఛాంబర్‌లో లాప్‌టాప్‌లను లబ్దిదారులకు అంద చేశారు. ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతి భావంతులు మరియు వయోవద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో అద్దంకి మండలం దానియేలు, ఏం. శ్రీను, సంతమాగులూరు మండలం గుంజి కోటేశ్వరావు, బాపట్లకి చెందిన ఏం సోనీ, చీరాలకు చెందిన ఎం.వంశీకి ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -కనిగిరి

మండల పరిధిలోని ఏరువారిపల్లి గ్రామంలో 47 కుటుంబాల వారు బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో శుక్రవారం టిడిపిలో చేరారు.వారికి డాక్టర్ ఉగ్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో పరుచూరి లక్ష్మయ్య, మేడం వెంకటరెడ్డి, మారం చిన్నపరెడ్డి, బిజ్జం తిరుపతిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పఠాన్ నాయబ్ రసూల్, రాపూరి పెద బ్రహ్మయ్య, పొలెయ్య, వెంకట రమణయ్య, ప్రభాకరరెడ్డి, అంజయ్య, ఇరగబోయిన శ్రీనివాసులు యాదవ్, డీకల ఓబులు, అశోక్, కోటయ్య, నరసయ్య, పేరయ్య, విల్సన్, నరసింహ ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సంబల వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసరెడ్డి, నాయకులు డీకాల పెద్దన్న, సైకం మాలకొండ రెడ్డి, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

వైసిపిలో చేరిన నరేంద్రరెడ్డి

ప్రజాశక్తి- దర్శి

ముండ్లమూరు గ్రామానికి టిడిపి నాయకులు కుమ్మిత నరేంద్ర రెడ్డి శుక్రవారం వైసిపిలో చేరారు. వైసిపి దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి , మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి ఆయన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన కాలువ

కాలువ ఆక్రమణ

ప్రజాశక్తి-పామూరు

పామూరు పట్టణంలో ఖాళీగా స్థలం కనిపిస్తే ఆక్రమణకు గురవుతోంది. చెరువు నీళ్ళ పోయే కాలువలను సైతం రాత్రికి రాత్రే మట్టితోలి ఆక్రమిస్తున్నారు. పామూరు పాత చెరువు నీరు పారుదలకు కాలువ ఉంది. రాత్రికి రాత్రి మట్టితోలి చదును చేసి ఆక్రమించారు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఆక్రమణలను అడ్డుకున్నారు. అయినప్పటికీ రియల్ వ్యాపారులు అధికారులను లెక్క చేసే పరిస్థితి కనిపించలేదు .రాజకీయ నాయకుల అండదండతలో కోట్ల విలువ చేసే ఆస్తులను ఆక్రమించి అమ్ముకొని తమ జేబులు నింపుకుంటున్నారు.సెటిల్మెంట్ భూమి పక్కనే అసైన్మెంట్ భూములను ప్లాట్లు వేసి విక్రయిస్తే అధికారులు కళ్ల మూసుకొని రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. పాత చెరువు కింద పెట్రోల్ బంకు పక్కనే సాగు భూములకు నీళ్ల వదిలే తూములు ఉన్నాయి. ఆక్రమణల కారణంగా ఆ తూముల నుంచి ప్రస్తుతం పొలాలకు నీళు వెళ్లేపరిస్థితి లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు ఆక్రమణ తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

రైతులపై బిజెపి ప్రభుత్వ దమనకాండ

ప్రజాశక్తి - రేపల్లె

శుభ్ కరణ్ సింగ్ 23ఏళ్ల రైతుని మోడీ ప్రభుత్వం కాల్పుల్లో ప్రాణాలు తీయటాని, రైతులపై బిజెపి ప్రభుత్వం కాల్పులను ఖండిస్తూ సిఐటీయు, రైతు సంఘాల బ్లాక్ డే ప్రకటించిన సందర్భంగా స్థానిక నెహ్రూ బొమ్మవద్ద శుక్రవారం నిరసన తెలిపారు. మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మద్దతుధర చట్టం చేయాని ఢిల్లీ సరిహద్దుల్లో పోరాడిన రైతులకు రెండేళ్ల క్రితం క్షమాపణలు చెపుతూ మోడీ హామీలు ఇచ్చాడని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ పేర్కొన్నారు. వాటిని అమలు చేయాలని, అప్పటి పోరాటం సందర్భంగా చనిపోయిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ రెండవ దఫా రైతాంగం మొదలు పెట్టిన ఉద్యమంపై హర్యానా బిజెపి ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించడం, ఢిల్లీ సరిహద్దుల్లో 23ఏళ్ల పంజాబ్ యువరైతు మృతి చెందిన ఘటనపై బిజెపి ప్రభుత్వ వైఖరిని ఖండించారు. కరోనా సమయంలో రైతుల భూములను, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పుతూ మోడీ తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలు

రైతులపై బిజెపి కాల్పులకు నిరసనగా ధర్నా

తెచ్చిందని అన్నారు. ఆ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త రైతాంగం 15నెలలు చేశారని అన్నారు. అప్పటి పోరాటం సందర్భంగా మోడీ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని రెండవదఫా పోరాటాలకు దిగాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. గత పదేళ్లలో మోడీ విధానాల ఫలితంగా 1.60లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అనినారు. పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేసి ఉంటే ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదని అన్నారు. ఢిల్లీకి శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతాంగంపైకి హర్యానా బిజెపి ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి అంతర్జాతీయ సమాజం నిషేధించిన పెల్లెట్స్ వంటి ఆయుధాలను, భాష్ప వాయు గోళాలను రైతులపై విసరబట్టే 200మంది రైతులు గాయపడ్డారని అన్నారు. అనేక మంది చూపు కోల్పోయారని అన్నారు. ముగ్గురు రైతులు ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. శుభ్ కరణ్ సింగ్ అనే 23ఏళ్ల యువరైతు ప్రాణాలు వదిలాడని గుర్తుచేశారు. ఇవి సాధారణ మరణాలు కావని, మోడీ ప్రభుత్వ హత్యలని ఆరోపించారు. రైతులపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న క్రూరమైన అణిచివేత దేశ ప్రజలకు తెలియకుండా పంజాబ్, హర్యానా, ఢిల్లీ సరిహద్దుల్లో ఇంటర్నెట్‌ను బందు చేశారని, రూ.43లక్షల కోట్ల విలువచేసే వ్యవసాయ రంగాన్ని అంబానీ, అదాని వంటి కార్పోరేట్ స్నేహితులకు అప్పగించేందుకే మోడీ దొడ్డిదారిన నల్ల చట్టాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి ప్రజలంతా మద్దతుగా నిలిచి మోడీ ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు, రైతుసంఘం నాయకులు కె అశ్వారాధం, డి శ్రీనివాసరావు, జి దానియేలు, వై కిషోర్, ఎం వెంకటేశ్వరావు, ఆగస్టిన్ పాల్గొన్నారు.

అశోక్‌బాబుకు వినతి పత్రమిస్తున్న సిపిఎం నాయకులు

అశోక్‌బాబుకు సిపిఎం వినతి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని అనంతవరంలో వైసిపి ఇన్చార్జి వరకూటి అశోక్ బాబు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బొనిగల సుబ్బారావు ఆధ్వర్యంలో గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, 95ఏళ్ల క్రితం మాల, మాదిగలకు కలిపి ఇచ్చిన స్మశాన భూమి జనాభా పెరగడం వలన సరిపోవడం లేదని, చాలా ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన ఫలితం లేకపోవడంతో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగా నాగార్జున దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లిన ఫలితం లేదని తెలిపారు. ఇప్పుడున్న జీఒ ప్రకారం దళితులకు రెండు ఎకరాలు భూమి స్మశానానికి కేటాయించాలని కోరారు. స్మశానం నుంచి ఆర్ అండ్ బి రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గోళ్ళ జయపాల్, కనపర్తి సుబ్బారావు, బేరి రాఘవులు, ఉన్నం రమణ, మేడికొండ ధర్మారావు పాల్గొన్నారు.

సెమినార్‌లో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

సెక్యూరిటీస్ మార్కెట్లపై గెస్ట్ లెక్చర్

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ ఎంబిఎ విద్యార్థులకు సెక్యూరిటీస్ మార్కెట్స్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ శుక్రవారం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. కళాశాల్లోని ఎంబిఎ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ శ్రీనివాసరావు, గుంటూరు టిజెపిఎస్ కాలేజ్ మార్కెటింగ్ అంశాలపై వివరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. సెక్యూరిటీస్ మార్కెట్స్ అవగాహన కల్పించారు. డబ్బు ఎలా ఇన్వెస్ట్ చేయాలనే అంశంపై అవగాహన కల్పించారు. మదుపు చేయడంలో రకాలు, తేడాలు, మదుపు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఎస్ చాంద్ బాషా సెమినార్‌కు కన్వీనర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో ఎంబిఎ విభాగాధిపతి ఆర్ ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న అబ్దుల్ రజాక్

25న మైనారిటీల సమావేశం

ప్రజాశక్తి - యద్దనపూడి

ఈనెల 25న పర్చూరులో జరిగే ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని పూనూరు గ్రామంలో టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ షేక్ అబ్దుల్ రజాక్ శుక్రవారం ప్రచారం చేశారు. గ్రామంలోని ముస్లింలు అందరు హాజరు కావాలని కోరారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని అన్నారు. వైసిపి అక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మార్టూరు గ్రామ ఉపాధ్యక్షులు సెల్ సుభాని, పూనూరు మాజీ సర్పంచ్ సాంబయ్య పాల్గొన్నారు.

రహదారి విస్తరణలో డివైడర్లు తొలగింపు

డివైడర్లపై ఉన్న విగ్రహాలకు స్థాన చలనం

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని జాతీయ రహదారి జిబిసి రోడ్డు విస్తరణ పనులు శరగంగా జరుగు తున్నాయి. రహదారి ఆధునీకరణ, విస్తరణలో భాగంగా పట్టణంలో రహదారిపై ఉన్న డివైడర్లను పూర్తిస్థాయిలో తొలగించారు. 216జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రూ.68కోట్లతో జిబిసి రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. డివైడర్లపై ఉన్న దివంగత నేతల విగ్రహాలను తొలగించి మునిసిపల్ కార్యాలయంలో భద్రపరిచారు. అంబేద్కర్ సర్కిల్ ఎదురుగా డివైడర్‌పై ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాన్ని పట్టణ ఆర్యవైశ్య సంఘం సొంత ఖర్చులతో గడియార స్తంభం వద్ద ఏర్పాటు చేశారు. గడియార స్తంభం, మహాలక్ష్మమ్మ చెట్టుకు ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించారు. ఇక పాత బస్టాండ్ సెంటర్లో డివైడర్‌పై ఉన్న కోన ప్రభాకరరావు విగ్రహం తొలగించారు. ఎబిఎన్ హై స్కూల్ డివైడర్‌పై ఉన్న గుర్రం జాషువా విగ్రహంతో పాటు తవ్వకాలువ వద్ద డివైడర్‌పై ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం, కొత్త బస్టాండ్ వద్ద కోన పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న మంతెన వెంకటరాజు విగ్రహాన్ని తొలగించారు. అయితే చీలు రోడ్డు సెంటర్ నుండి

గడియార స్తంభం పక్కనే మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు

261జాతీయ రహదారి ఎఎంసి కార్యాలయం వద్ద బైపాస్ రోడ్డులో కలిసే వరకు ఉన్న రహదారిపై డివైడర్లను తొలగించి వాటి స్థానే తిరిగి డివైడర్లు నిర్మించారు. చీలు రోడ్డు సెంటర్లో రామాలయం పక్కన ఉన్న కర్లపాలెం వైపు డివైడర్‌ను కొంతమేర వెనక్కు జరిపి నిర్మించారు. అదే డివైడర్‌పై ఉన్న గౌతు లచ్చన్న విగ్రహాన్ని వెనక్కి జరిపిన డివైడర్‌పై ఏర్పాటు చేశారు. రాత్రికి రాత్రే డివైడర్లు, విగ్రహాల తొలగించి డివైడర్ల నిర్మాణం, జిబిసి రోడ్డు విస్తరణ ఆధునికరణ పనులు రేయింబవళ్లు చేస్తున్నారు. అయితే తొలగించిన విగ్రహాలను గతంలో ఉన్న స్థానాల్లోనే ఏర్పాటు చేస్తారా, మరేదైనా ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తారా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది.

పాత బస్టాండ్ వద్ద కోన ప్రభాకరరావు విగ్రహం తొలగింపు

అంబేద్కర్ సర్కిల్ వద్ద తొలగించిన డివైడర్లు

సమావేశంలో టిడిపి ఇంచార్జి కొండయ్య

స్వేచ్ఛగా ఓటువేసే పరిస్థితి కల్పించాలి

ప్రజాశక్తి - చీరాల

నూతనంగా ఓటు హక్కు పొందిన యువత అందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొని దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలని టిడిపి ఇన్చార్జి మద్దులూరి మాలకొండయ్య కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏళ్లు నిండి కొత్తగా ఓటు హక్కు పొందిన యువతీ, యువకులను గుర్తించి టిడిపి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే పార్టీ మనదని, నిరుద్యోగ భృతి కల్పించిన పార్టీ మనదని వివరించాల్సిన ఆవశ్యక ఉందని అన్నారు. 80ఏళ్ళ నిండిన వయోవృద్ధులను గుర్తించి ఓటు వినియోగించుకునే విధానంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఇంటి వద్దనే ఓటు వేసే హక్కును ఎలక్షన్ కమీషన్ కల్పిస్తుందని అన్నారు. దానిని సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. ఎన్నికల సమయం వచ్చేసిందని అన్నారు. ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని కోరారు. సమావేశంలో టిడిపి పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, నాసిక వీరభద్రయ్య, షేక్ సుభాని, ధోని కనకరాజు, గజవల్లి శ్రీనివాసరావు, డేటా నాగేశ్వరరావు, గంజి పురుషోత్తం, ఉసురుపాటి సురేష్, కొమ్మనబోయిన రజిని, కౌతరపు జనార్ధనరావు పాల్గొన్నారు.

9న జాతీయ లోక్‌అదాలత్

సీనియర్ సివిల్ జడ్జి వాణి

ప్రజాశక్తి - బాపట్ల

మార్చి 9న స్థానిక కోర్టు ఆవరణలో జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అధికంగా కేసులు పరిష్కారమయ్యే దిశగా న్యాయవాదులు, పోలీసులు కృషి చేయాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గుర్రం వాణి కోరారు. స్థానిక కోర్టు ఆవరణలో పోలీసు అధికారులు, న్యాయవాదులు, బ్యాంకు అధికారులతో శుక్రవారం నిర్వహించిన లోక్ అదాలత్ ముందస్తు సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలీసు అధికారులు, సిబ్బంది కేసుల పరిష్కారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. నానాటికి పెరుగుతున్న కేసుల సంఖ్య తగ్గించేందుకు లోకదాలత్ ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. కోర్టు సమయం వృధా తోపాటు, కక్ష దారులకు వ్యయ ప్రయాసలు గురించి కాకుండా సత్వరమే కేసులు పరిష్కరించేందుకు సమిష్టి సహకారం అవసరమని అన్నారు. కేసులు రాజీమార్గంలో పరిష్కరించుకోవడం

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తులు

ద్వారా మళ్లీ అప్పీలు వెళ్లే అవకాశం ఉండదని చెప్పారు. దీనిద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందని కక్షిదారులను చైతన్యం చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం పవన్ కుమార్, తెనాలి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పి రాజశేఖర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీకాంత్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహేంద్రనాథ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భీమా లీలాకృష్ణ, పోలీసు అధికారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కంఠంనేని జ్యోతికి నివాళి అర్పిస్తున్న ఆనందబాబు

టిడిపి నాయకులు జ్యోతి మృతి

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలం వెల్లపాడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కంఠంనేని రవి భార్య జ్యోతి (48) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆమె మృత దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. టిడిపి పురోభివృద్ధికి రవితోపాటు ఆయన భార్య జ్యోతి కూడా పనిచేస్తూ ఉండేదని అన్నారు. ఆమె మృతి చెందటం బాధాకరమని అన్నారు. ఆమె కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సానుభూతి వ్యక్తం చేశారు.

ఈ స్థలాలు కబ్జాకు గురికావు..

- ఇంటి పట్టాతో పాటే ఇంటి నిర్మాణానికీ మంజూరు పత్రం
- ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడి
- రూ.334 కోట్లతో ఒంగోలులో రోజూ తాగునీటి పథకానికి శంకుస్థాపన

సిఎం జగన్‌ను ఆప్యాయంగా పలకరిస్తున్న మహిళ

తాగునీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రభుత్వం ఇచ్చే ఇంటి పట్టాతో పాటే ఇళ్ల నిర్మాణానికీ శాంక్షన్ పత్రం ఇస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రతి లబ్ధిదారుడిని జియో ట్యాగింగ్ చేస్తున్నందున స్థలాలు కబ్జాలకు గురికావని చెప్పారు. నవరత్నాలు...పేదలందరికీ ఇళ్లు... ఇళ్ల స్థలాల భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని 21 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఎన్ అగ్రహారం మల్లేశ్వరపురం లేఅవుట్‌లో ఆయన ప్రారంభించారు. ఒంగోలు నగరానికి రోజూ తాగునీరు అందించే పథకానికి అక్కడే రూ.334 కోట్లతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎన్.అగ్రహారం వద్ద ఇళ్లస్థలాల లేఅవుట్‌లో ఏర్పాటుచేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ నగరంలో ఒక్కో ఇంటి స్థల లబ్ధిదారునికి రూ.10 లక్షల విలువైన ఇంటిని చేతిలో పెడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం తాము అందజేస్తున్న ఇంటి స్థలం విలువ సుమారు రూ.6 లక్షలు ఉంటుందని, రోడ్లు, డ్రెయినేజీ, కరెంటు సరఫరాకు ఒక్కో ఇంటి మీద రూ.లక్ష వరకు ఖర్చు చేస్తున్నామని, ఇంటి పట్టాతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.2.70 లక్షలతో మంజూరు పత్రం కూడా అందిస్తున్నామని తెలిపారు. మొత్తంగా చూస్తే రూ.10 లక్షల విలువైన ఆస్తిని పేదల చేతిలో పెడుతున్నామని చెప్పారు. ఇంటి స్థలం మంజూరయిన ప్రతి ఒక్కరికి రూ.2.70 లక్షలతో ఇంటి నిర్మాణానికి శాంక్షన్ ఇస్తున్నామని తెలిపారు. ఒంగోలు నగరంలో ఎన్.అగ్రహారం లే అవుట్, వెంగముక్కపాలెం లే అవుట్‌లలో ఎస్‌టిపి ప్లాంట్ నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, తాగునీటి సరఫరాకు రూ.247 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇళ్ల స్థలాల కొనుగోలుకు రూ.210 కోట్లు, లే అవుట్ల అభివృద్ధికి రూ.21కోట్లు మొత్తంగా రూ.230 కోట్లు కేటాయించి పని ప్రారంభించిన తరువాతనే తాను ఒంగోలులో పట్టాలు పంపిణీకి రావడం జరిగిందన్నారు. ఒంగోలులో 2020లోనే ఇంటిపట్టాల పంపిణీ చేయాల్సి ఉందన్నారు. యరజర్ల వద్ద 866 ఎకరాలలో 24 వేల మందికి పట్టాలు ఇచ్చేందుకు లే అవుట్‌ను అభివృద్ధి చేశామని, చంద్రబాబునాయుడు, ఆ పార్టీ నాయకులు కోర్టులో కేసు వేసినందున పట్టాల పంపిణీ సాధ్యం కాలేదని తెలిపారు. వాళ్లు ఎంతకు తెగించినా, ఎంతకు దిగజారినా పేదలకు పట్టాలు ఇవ్వాలన్నలదే తమ సంకల్పమని చెప్పారు. ఇంటిస్థలాలను రిజిస్ట్రేషన్‌లను చేసి డాక్యుమెంటేషన్ రూపంలో ఇస్తున్నందున లబ్ధిదారులకు స్థలంపై పూర్తి హక్కులు కల్పిస్తున్నామని తెలిపారు. పదేళ్ల తరువాత అమ్ముకునేందుకు, వారసత్వంగా ఎవరికైనా ఇచ్చేందుకు హక్కులు ఇస్తున్నామని తెలిపారు. తామిచ్చే పట్టాతో బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకే రుణాలు కూడా పొందవచ్చని తెలిపారు. మరో పదిరోజులు రాష్ట్రమంతటా ఇళ్ల పట్టాల పంపిణి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

ఒంగోలు కార్పొరేటర్లకు పలకరింపు..

ఒంగోలులోని అధికార పార్టీ కార్పొరేటర్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలకరించారు. ఇళ్ల పట్టాల పంపిణి కార్యక్రమం ముగిసిన తరువాత సభ నుంచి వెలుతున్న జగన్‌మోహన్‌రెడ్డికి విఐపి గ్యాలరీలో ఉన్న ఒంగోలు కార్పొటర్ల గురించి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సమాచారం ఇచ్చారు. మిమ్మల్ని కలిసేందుకు ఒంగోలులోని వైసిపి కార్పొరేటర్లు అంతా కుటుం బ సమేతంగా వచ్చారని బాలినేని చెప్పడంతో వారందరిని వేదిక ముందుకు పిలిచి సిఎం పలకరించారు.

కార్యక్రమానికి ముందుగా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ స్వాగతోపన్యాసం చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు నవరత్నాలు..పేదలందరికి ఇల్లు పథకంలో లబ్ధిపొందిన వారి వివరాలను తెలియజేశారు. ఒంగోలు నగరంలో అన్నీ సదుపాయాలతో రెండు గొప్ప టౌన్‌షిప్‌లను నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, జిల్లా ఇంచార్జి మంత్రి మేరుగ నాగార్జున, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మి, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యేలు కుందురు నాగార్జున రెడ్డి, కరణం బలరాం, బుర్రా మధుసూదన్‌యాదవ్, టిజెఆర్ సుధాకర్‌బాబు, అన్నా రాంబాబు, ఎంఎల్‌సి తూమాటి మాధవరావు, పోతుల సునీత, ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్లు వేమూరి బుజ్జి, వెలనాటి మాధవరావు, ఒడా చైర్మన్ శింగరాజు మీనా కుమారి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, వైసిపి చీరాల ఇంచార్జి కరణం వెంకటేష్, వైసిపి యువ నాయకులు బాలినేని ప్రణీత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన పదనిసలు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒంగోలు పర్యటనలో పలు ఆసక్తికర సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఒంగోలు మండలం ఎన్.అగ్రహారంలో ఇళ్ళ భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. సిఎం పర్యటనలో చోటు చేసుకున్న సంఘటనలు ఇవీ..

- సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ఉదయం 10.55 గంటలకు ఒం గోలు మండలం ఎన్.అగ్రహారం హెలీ ప్యాడ్‌కు చేరుకున్నారు.
- ఈ పథక వివరాలను సిఎంకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి వివరించారు.
- తరువాత ఇంటి నివేశన స్థలాల రిజిస్ట్రేషన్ కౌంటర్‌ను సిఎం సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు.
- మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సిఎం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళి అర్పించే క్రమంలో సిఎం జగన్ స్వయంగా ప్రజాప్రతినిధులకు పూలలు అందించటం గమనార్హం.
- ఇళ్ళ స్థలాల పంపిణీపై రూపొందించిన ఆడియో విజువల్‌ను సిఎం జగన్ ఆసక్తిగా తిలకించారు.
- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్న సమయంలో సిఎం జగన్ ముసిముసిగా నవ్వుకొని బాలినేనిని అభినందించారు.
- యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి అభివాదం చేస్తున్నప్పుడు యువత ఈలలు, కేరింతలతో ఉత్సాహపరిచారు.
- 16వ డివిజన్‌కి చెందిన లలిత కుమారి ఇంటి స్థలం, నవరత్నాలు ద్వారా తాను పొందుతున్న లబ్ధిపై మాట్లాడినప్పుడు సిఎం జగన్ పిలిచి ఫొటో తీయించి ఆశీర్వదించి పంపారు.
- వైసిపి నాయకులు ఎస్‌ఎం బాషా టేకుతో తయారు చేసిన జగన్ చిత్రపటం అందజేశారు.

సిఎం జగన్‌కు నంది ప్రతిమను అందజేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి, ప్రణీత్‌రెడ్డి

భరోసా పత్రం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టా

- 12కి 12 స్థానాలూ గెలుస్తాం.. - బాలినేని శ్రీనివాసరెడ్డి

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గత ఎన్నికల్లో 8 స్థానాలు గెలిచామని, ఈసారి 12కు 12 గెలిచి జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తామని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. పట్టాలు పంపిణీ కార్యక్రమంలో మొదటగా ఆయన మాట్లాడారు. మూడేళ్ల నుంచి ఒంగోలులో ఇళ్ల పట్టాల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. రెండేళ్ల కిందటే యరజర్ల వద్ద పట్టాలు ఇవ్వాల్సి ఉండగా అది మైనింగ్ ల్యాండ్ అని తెలుగుదేశం పార్టీ వాళ్లు కోర్టులో కేసు వేసినందున పట్టాల పంపిణీ ఆగిపోయిందన్నారు. తాను ఒంగోలులో అర్హులందరికి పట్టాలిస్తేనే పోటీ చేస్తానని ప్రకటన చేశానని, జగన్‌మోహన్‌రెడ్డి మీద నమ్మకం, భరోసాతోనే ఆ ప్రకటన చేశానని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్లుగానే ఇళ్ల స్థలాల కొనుగోలుకు రూ.231కోట్లు మంజూరు చేశారని తెలిపారు. అందుకు ఆయనకు ఒంగోలు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు జరిపిన భూ సేకరణలో తాను ఎకరానికి రూ.8లక్షల చొప్పున అవినీతికి పాల్పడ్డానని కొంతమంది చెబుతున్నారని, తాను ఒక్క రూపాయి తీసుకున్నట్లు రుజువు చేసినా తన ఆస్తి మొత్తాన్ని రాసిస్తానని సవాల్ విసిరారు. తాము ఇళ్ల పట్టాలన్నీ వైసిపి వాళ్లకు ఇచ్చామని అంటున్నారని, ఆఖరికి తన ఇంట్లో పనిచేసే పని మనిషికి కూడా పట్టా ఇచ్చేందుకు తాను సిఫార్సు చేయలేదని బాలినేని చెప్పారు. ఇప్పుడిస్తున్న పట్టాలలో సుమారు 16 వేల మంది డ్వాక్రా గ్రూపు సభ్యులు ఉన్నారని, మిగిలిన వారు కూడా పేదవారేనని తెలిపారు. మరో మూడు నాలుగు వేల మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు. రేషన్‌కార్డు లేకపోవడం, ఇతర కారణాలతో వారు అర్హుల జాబితాలోకి రాలేదని తెలిపారు. అలాంటి వారికి కూడా రేషన్ కార్డులు ఇచ్చి వారిని అర్హుల జాబితాలో చేర్చి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గతంలో భరోసా పత్రం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టా ఇచ్చి తీరుతామని చెప్పారు. ఒంగోలు నగరంలో రోజూ తాగునీటి పథకానికి సిఎం శంకుస్థాపన చేశారని, మరో ఆరేడు మాసాలలో ఒంగోలు నగరానికి రోజు తాగునీరు అందిస్తామని చెప్పారు.

సిఎంకు స్వాగతం పలుకుతున్న జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి, మంత్రులు సురేష్, నాగార్జున, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, నాగార్జునరెడ్డి, ఎపిఐఐసి చైర్మన్ జంకె, ఎమ్మెల్యేలు బలరాం, వెంకటేష్

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రఘునందన్

కేన్సర్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - చీరాల

క్యాన్సర్ వ్యాధిపట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ఆర్‌వి రఘునందన్ అన్నారు. స్థానిక ఏరియా హాస్పిటల్లో ఒంగోలుకు చెందిన హెచ్‌సిజీఎంఎన్‌ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. పలువురు రోగులను పరీక్షించి అవసరమైన మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలులోని తమ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ ద్వారా అన్నీ రకముల క్యాన్సర్లకు వైద్యం చేయనున్నట్లు తెలిపారు. క్యాన్సర్ లక్షణాలు ఉంటే ముందుగానే తమను సంప్రదించి నివారణ పొందవచ్చని తెలిపారు. రేడియేషన్, కీమో థెరపీ వంటి ఆధునిక పద్దతుల్లో వైద్యం చేస్తామని తెలిపారు. ప్రతి నెల 3వ శుక్రవారం చీరాల ఏరియా హాస్పిటల్లో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఈఓ శరత్ కుమార్ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఏ ఏలూరితో చిన్నగంజాం టైలర్స్

టిడిపితోనే యువత భవిష్యత్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

టిడిపితోనే యువతకు భవిషత్తు ఉందని ఎమ్మెల్లే ఏలూరి సాంబశివరావు అన్నారు. స్థానిక పోలేరమ్మ గుడి బజారుకు చెందిన యువకులు, విజయనగర్ కాలనీకి చెందిన పలువురు ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో టిడిపిలో చేరారు. టిడిపి కండువా కప్పి టిడిపిలోకి ఎంఎల్ఏ ఏలూరి ఆహ్వానించారు. టిడిపి గెలుపుతోనే యువతకు ఉజ్వల భవిషత్తు ఉంటుందని అన్నారు. టిడిపి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం చినగంజాం మండలానికి చెందిన టైలరింగ్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్లే ఏలూరిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తొండెపు ఆదినారాయణ, కామినేని జనార్ధన్, పుట్టా అయ్యప్ప స్వామి, గొట్టిపాటి వెంకట్రావు పాల్గొన్నారు.

లైఫ్‌జాకెట్లు అందజేస్తున్న ఎంపిడిఒ రూతమ్మ

సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సిహెచ్ రూతమ్మ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని పుల్లరిపాలెం పంచాయితీ రామచంద్రపురం గ్రామ మత్స్యకారులకు 75శాతం రాయితీతో ఫిషరీస్ డిపార్ట్మెంట్ మంజూరు చేసిన లైఫ్ జాకెట్లను శుక్రవారం ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ఆర్థికంగా నిలబడేందుకు ఉపయోగించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ ధనలక్ష్మి, సాగర్ మిత్ర చంద్ర పవన్, రామచంద్రపురం సొసైటీ ప్రెసిడెంట్ వాయల జాలయ్య పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - బాపట్ల

ఆధునికత సాంకేతిక పద్ధతుల ద్వారా అన్నదాతలు నూతన వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక ఆహార ఉత్పత్తులు సాధించాలని డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డిడి స్మిత్ రైతులకు సూచించారు. పంట సాగు నిర్వహణ అంశంపై వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కళాశాల దత్తత గ్రామమైన చీరాల మండలం కావూరువారిపాలెం రైతులకు కళాశాల ఆవరణలో ఒకరోజు శిక్షణ నిర్వహించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు, హైడ్రోపోనిక్స్ మట్టి రహిత వ్యవసాయ విధానం, పంట కోత అనంతరం విలువ జోడింపు అనే అంశంపై అవగాహన కల్పించారు. కళాశాల్లో ఉన్న వ్యవసాయ యంత్ర పరికరాలు, ఇతర యంత్రాల పనితీరును వివరించారు. వ్యవసాయ యంత్ర పరికరాలు

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

అద్దె ప్రాతిపదికపై రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల బోధనాచార్యులు కె కృపావతి, కె లావణ్య, బి విజయ్ కుమార్, బి జాన్ వెస్లీ, జి రవిబాబు, కెవిఎస్ రామిరెడ్డి, ఎం మాధవి, ఆర్ గణేష్ బాబు, బి రాజుకిరణ్, బి హరిబాబు, గ్రామానికి చెందిన 30మంది ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

అన్నమాచార్యునికి నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

పద కవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యులు 521వ వర్ధంతి సందర్భంగా స్థానిక మెయిన్ రోడ్డులోని అన్నమాచార్యుల విగ్రహం వద్ద శ్రీ దాస భారతీయ జానపద కళాక్షేత్రం ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కళాక్షేత్రం అధ్యక్షులు చెన్నుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ 1408 మే 9న జన్మించి 1503 ఫిబ్రవరి 23న అన్నమాచార్యులు మరణించారని చెప్పారు. 94ఏళ్లు జీవించారని అన్నారు. దక్షిణ పదంలో భజన సాంప్రదాయానికి ఆద్యుడు, గొప్ప వైష్ణవ భక్తుడని అన్నారు. ఆయన కలియుగ వైకుంఠం శ్రీ వెంకటేశ్వర స్వామిపై 32వేలకుపైగా కీర్తనలను రచించారని గుర్తు చేశారు. ఆయన పాటల్లో భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం, బావలాలిత్యం పెనవేసుకొని ఉంటాయని అన్నారు. అభయాంజనేయ రియల్ ఎస్టేట్ అధినేత దామా హనుమంతరావు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన పట్టణంలో అన్నమాచార్యులు విగ్రహం నెలకొల్పడం గొప్పవిశేషం అన్నారు, నెలకొల్పిన సాహితివేతలు, కవులకు అభినందనలు తెలిపారు. చెన్నుపాటి రామాంజనేయులు మాట్లాడుతు యుగాలు మారినా అన్నమాచార్యుని

అన్నమాచార్యులుకు నివాళి అర్పిస్తున్న ప్రతినిధులు

కీర్తనలు ఎప్పుడూ చిరస్థాయిగా ఉంటాయని అన్నారు. రిటైర్డ్ ఆర్‌జెడి యు దేవపాలన మాట్లాడుతూ సాక్షాత్తు వెంకటేశ్వరస్వామి గురించి రచించి తనే స్వయంగా కీర్తించడం వల్లనే ఆయన్ను పద కవితా పితామహుడు, వాగ్గేయకారుడిగా పిలవబడినాడని చెప్పారు. ఆయన కీర్తనల్లో శ్రామికులు, కర్షకులు, జానపదుల జీవన విధానంలో జరిగేవాటిని పాటల్లో పొందుపరచారని అన్నారు. తొలుత అన్నమాచార్యుని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సాహితీ విశ్లేషకులు అన్నమనేని వెంకటరావు, రిటైర్డ్ టీచర్ షేక్ మస్తానరావు, మెకానిక్ మేస్త్రీ షేక్ మాబు సుభాని, చెన్నుపల్లి పవన్, వెంకట సాయి కిరణ్ పాల్గొన్నారు.

వైసిపి దేనికి సిద్ధం.?: జనసేన

ప్రజాశక్తి -రేపల్లె

వైసీపీ ప్రకటించిన సిద్ధం పోస్టర్లపై జనసేన ఆధ్వర్యంలో యుద్ధం ప్రకటించినట్లు జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ తెలిపారు. పట్టణంలోని నిజాంపట్నం రోడ్డు గుంతలు పడిన చోట జనసేన ఆధ్వ ర్యంలో శుక్రవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలను అజెండాగా చేసుకుని వైసీపీపై జనసేన యుద్ధం ప్రారంభించినట్లు తెలిపారు. సిద్ధంకి రోజుకో యుద్ధం! పేరున కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. అసలు దేనికి సిద్ధం? ఎందుకు సిద్ధం? ఎవరి కోసం సిద్ధమని ప్రశ్నించారు. వైసిపి అధికారానికి వచ్చినప్పటి నుండి ప్రతి ఏటా మే నెల ఆఖరికి రోడ్లపై గుంతలు ఉండకూడదని సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సాక్షి పేపర్లో ఆదేశించడం తప్ప ఆచ రణలో ఎక్కడా గుంతలు పూడ్చడం చూడలేదని అన్నారు. చెయ్యని మరమ్మతులకు ప్రజల వద్ద నుంచి ప్రతి లీటరు పెట్రోలు, డీజిల్‌పై ఒక రూపాయి చొప్పున రుసుం కొన్ని వేల కోట్లు ప్రభుత్వం వసూలు చేస్తుందని అన్నారు. ఆ డబ్బుతో ఎక్కడా మరమ్మతులు చేయకుండా సిద్ధం! అనడం సిగ్గుచేటు అన్నారు. రోడ్లు రవాణా వ్యవస్థను గాలికి వదిలేసి, ప్రజలకు ఎంతో అవసరమైన మౌలిక

రోడ్లపై గుంతలుపూడ్చాలని జనసేన నిరసన

సదుపాయాలను పట్టించుకోకుండా రాష్ట్రాన్ని చీకటిలోకి నెట్టేసిన ప్రభుత్వం కొన్ని వందల కోట్లు ఖర్చు చేసి సిద్ధం! బ్యానర్లు వేయడం ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. ఎన్నికల కోసం రూ.వేలకోట్లు ఖర్చు చేయడానికి జగన్మోహన్‌రెడ్డి సిద్ధమయ్యారని అన్నారు. జనసేన, టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. అందుకే తమ కూటమికి ప్రజలు ఓట్లు వేయడానికి సిద్ధమయ్యారని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పట్టణ నాయకులు ఈపూరి సురేష్, గురుబ్రహ్మ, రాంబాబు, కొక్కిలిగడ్డ పవన్ కళ్యాణ్, కొక్కిలిగడ్డ వంశీకృష్ణ, మునిపల్లె లక్ష్మణ్, శివాజీ, బచ్చు సాయి కృష్ణ, చింతల పవన్ తేజ, భాను పాల్గొన్నారు.

బాలాజీని కలిసిన ఎస్‌సి నాయకులు

ప్రజాశక్తి - పర్చూరు

వైసిపి నూతన ఇన్‌ఛార్జిగా నియమితులైన యడం బాలాజీని పర్చూరు మండల ఎస్‌సి నాయకులు మర్యాద పూర్వకంగా చీరాలలోని ఆయన నివాసం వద్ద కలిశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు కట్ట రత్నంరాజు, కూరాకుల ఇస్సాకు, బాబు, కొల్లవారిపాలెం ఎంపీటీసీ బుజ్జి బాబు, రాష్ట్ర స్టూడెంట్ విభాగం కార్యదర్శి మాచవరం రవికుమార్, బండి రాంబాబు, బత్తుల ప్రభుదాసు పాల్గొన్నారు.

బాలాజీని కలిసిన పర్చూరు ఎస్‌సి నాయకులు

ఎంపి మోపిదేవిని కలిసిన యడం బాలాజీ

మోపిదేవికి బాలాజీ ఆహ్వానం

ప్రజాశక్తి - పర్చూరు

వైసిపి ఎన్నికల కార్యాలయం నేడు ప్రారంభిస్తున్నట్లు వైసిపి నాయకులు తెలిపారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణను తాడేపల్లిలోని ఆయన నివాసం వద్ద శుక్రవారం కలిసి ఆహ్వానించారు. ఈసందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ అన్ని గ్రూపులను కలుపుకుని పనిచేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో పర్చూరులో వైసిపి గెలుపొందేవిధంగా పనిచేయాలని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని అన్నారు. బాలాజీ వెంట పర్చూరు మాజీ ఎంపీపీ కొల్లా వెంకటరావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు, దగ్గుబాడు సర్పంచి రవీంద్రనాథ్ ఠాగూర్, చిన్నగంజాం వైసిపి నాయకులు బ్రహ్మారెడ్డి, గాజుల రమేష్ ఉన్నారు.

వైసీపీలో చేరిన వారితో పానెం చిన హనిమిరెడ్డి

టిడిపి నుండి వైసీపీలో చేరిక

ప్రజాశక్తి - పంగులూరు

స్థానిక టిడిపికి చెందిన పలువురు ఆ పార్టీని వీడి శుక్రవారం వైసీపీలో చేరారు. వైసిపి పంగులూరు ఇన్చార్జి బిజ్జం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కుర్రా సుబ్బారావు, పఠాన్ జాన్ ఖాన్, పఠాన్ అబ్దుల్లా రఫీ, పంది రాజు, పఠాన్ సుభాని, షేక్ బాషా, పారుమంచి కోటయ్య వైసీపీలో చేరారు. వీరికి వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి పానెం చిన్న హనీమిరెడ్డి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనీమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందిన అనేకమంది టిడిపి కార్యకర్తలు ఆకర్షితులై వైసీపీలో చేరుతున్నారని అన్నారు. వారందరికీ వైసీపీలో మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మరోసారి జగన్మోహన్ రెడ్డిని గెలిపించి ముఖ్యమంత్రిని చేస్తే మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా తీసుకొచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రజలంతా వైసిపి ఆదరించి వైసీపీ జెండా ఎగురవేసే విధంగా పనిచేయాలని, తనను శాసనసభ్యునిగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. కార్యక్రమంలో ముప్పనేని శ్రీనివాసరావు, రాయిని శ్రీనివాసరావు, బాచిన ఆంజనేయులు, రావూరి శ్రీనివాసరావు, నాగబోయిన తిరపతయ్య, బాచిన వినయ్, జాను, షేక్ రఫీ, నందవరపు కోటయ్య, షేక్ బాషా, బాచిన రాఘవ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సూచనలిస్తున్న సిఐ సత్యనారాయణ

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - వేటపాలెం

ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చీరల రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ హెచ్చరించారు. స్థానిక గడియార స్తంభం సెంటర్లో ఆటో డ్రైవర్లకు శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రయాణికుల పట్ల బాధ్యతగా మెలగాలని సూచించారు. డ్రెస్ కోడ్ కలిగి ఉండాలని చెప్పారు. ఆటోలను నిబంధనల మేరకే తిప్పాలని చెప్పారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ప్రజలకు ఇబ్బందికరంగా ఆటోలు అడ్డదిడ్డంగా నిలపకూడదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ జి సురేష్ పాల్గొన్నారు.

టిడిపితోనే సంక్షేమ పాలన సాధ్యం

● హామీలన్నీ తుంగలో తొక్కిన జగన్‌రెడ్డి ● ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం ఎమ్మెల్యే అతిథి గృహంలో గురిజేపల్లి, చవిటిపాలెం, తంగేడుమల్లి, మిన్నెకల్లు, బండివారిపాలెం గ్రామాల టిడిపి శ్రేణులతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో టిడిపి తాజా పరిస్థితులపై చర్చించారు. నేతలందరూ కలిసి ఆయా గ్రామాల్లో సూపర్ సిక్స్ పథకాలను ఇ?ంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా వివరించాలని సూచించారు. వైసీపీ నేతలు ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు. ఇచ్చిన హామీలన్నీ తుంగలోకి తొక్కారని అన్నారు. వైసీపీ పాలనలో అంతా దౌర్జన్యాలు, దోపిడీలు, అక్రమాలు, అవినీతి కనిపిస్తున్నాయే కానీ అభివృద్ధి మచ్చుకైనా కనిపించడం లేదని అన్నారు. దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. వచ్చేది టిడిపి, జనసేన ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త, నాయకుడు సైనికులుగా ఈ 56 రోజులు అవిశ్రాంతంగా పనిచేయాలని చెప్పారు. నాలుగేళ్ల 9నెలల్లో పేదల రక్తం పీల్చి రూ.2లక్షలకోట్లు వివిధ రూపాల్లో వసూలు చేశాడని మండిపడ్డారు. మొత్తంగా రూ.12లక్షల కోట్లలో బటన్ నొక్కుడు ద్వారా జగన్‌రెడ్డి ప్రజలకు అందించిన సొమ్ము కేవలం రూ.2.40 లక్షల కోట్లు మాత్రమేనని అన్నారు. మిగిలిన సొమ్ము ఎటుపోయిందని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి ఒక్క సాగునీటి ప్రాజెక్ట్ నిర్మించలేదని, ఒక్క ఎకరాకు నీరివ్వలేదని అన్నారు. టీడీపీ ప్రభుత్వం పేదల కోసం అమలు చేసిన 120కిపైగా పథకాలు రద్దు చేశాడని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి ఆయా వర్గాల్ని వంచించాడని ఆరోపించారు. అధికారంలోకి రాగానే రూ.3వేలు ఇస్తానని చెప్పిన జగన్‌రెడ్డి చివరి మూడు నెలల్లో మాత్రమే రూ.3వేలు ఇవ్వడం మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డికి నిజాయితీ ఉంటే నాలుగేళ్లలో వృద్ధులు కోల్పోయిన పెన్షన్ సొమ్మును ఇవ్వాలని కోరారు. వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. నియంత పాలనకు ప్రజాస్వామ్యంలో చోటు లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమితో పాటు పరాభవం తప్పదని గుర్తించిన వైసీపీ అధినేత జగన్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగానే తన నీలిమూకలను రెచ్చగొట్టి మీడియా సంస్థలు, ప్రతినిధులపై దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. ఇటువంటి ఘటనలు మంచిది కాదని అన్నారు. జగన్ అవినీతి అరాచక పాలనను ఎండగడుతున్న ఈనాడు, ఏబీఎన్, టీవీ-5లపై వైసీపీ నీలిమూకలు దాడులకు పాల్పడటం దుర్మార్గమని అన్నారు. మీడియాపై దాడి అంటే ప్రజాస్వామ్యం గొంతు నొక్కడమేనని అన్నారు. కార్యక్రమంలో అట్లా చిన వెంకటరెడ్డి, ఆలూరి శ్రీనివాసరావు, సన్నెబోయిన ఏడుకొండలు, అట్లా పెద వెంకటరెడ్డి, తేలప్రోలు రమేష్, కంచేటి మురళి, దూపాటి ఏసోబు పాల్గొన్నారు.

కార్యకర్తలతో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

సమస్యలు తెలుసుకుంటున్న అశోక్ బాబు

అశోక్‌బాబు విస్తృత పర్యటన

ప్రజాశక్తి - వేమూరు

వైసిపి ఇన్చార్జి వరికుటి అశోక బాబు నియోజకవర్గంలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. కొల్లూరు మండలం అనంతరం గ్రామంలో కాఫీ విత్ మై లీడర్స్ కార్యక్రమంతో గ్రామంలో పర్యటించి నాయకులు, కార్యకర్తలతో గ్రామంలో పరిస్థితులపై సమీక్షించారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజలను పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తక్షణం పరిష్కారమయ్యే సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా అశోక బాబు సతీమణి లక్ష్మి, కుమారులు కూడా నిరంతరం ప్రజల్లో ఉంటూ వైసిపి బలోపేతానికి కృషి చేస్తున్నారు. లక్ష్మీ వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ మహిళలను పలకరిస్తూ రానున్న ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి వచ్చే విధంగా తోడ్పాటు అందించాలని కోరారు.

వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ

రోటరీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక భవనం వీరారెడ్డి రోటరీ భవనం నందు అంతర్జాతీయ రోటరీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు ప్రారంభించారు. వివిధ వృత్తుల వారిని ఆహ్వానించి సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. రోటరీ నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలపై చర్చించారు. సంఘ సేవకురాలు నర్రా లక్ష్మిసుధ పోటీల్లో ప్రతిభ కనపరిచిన వజేతలకు బహుమతులు అందజేశారు. రోటరీ వ్యవస్థాపకులు పాల్ హరీశ్‌కు నివాళి అర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కటింగ్ చేశారు. సీనియర్ సభ్యులు పాబోలు ఉదయ భాస్కర్ క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సభ్యులు కోమటి ఆంజనేయులు, గడ్డిపాటి శ్రీనివాసరావు, కారుమూడి సుబ్బారెడ్డి, దండా శ్రీనివాసరావు, భవనం రాజగోపాలరెడ్డి, మున్నంగి వెంకటసుబ్బయ్య, కోడూరు సుబ్రహ్మణ్యాచారి, పాబోలు వెంకన్న పాల్గొన్నారు.

మాలలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

మాల మహాసభ అధ్యక్షులు మల్లెల వెంకటరావు

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక అంబేద్కర్ పరివర్తన భవన్‌లో మాల మహాసభ సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి అంకం కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. మాల మహాసభ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు సమప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మాలల ఐక్యత, కార్యాచరణలో భాగంగా ఆయన అద్దంకి వచ్చారు. రాజకీయపార్టీలు ఉద్దేశ పూర్వకంగా, వ్యూహాత్మకంగా మాలల రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసే విధంగా సమీకరణలు రూపొందిస్తున్నాయని ఆరోపించారు. మాలలు అధికసంఖ్యలో ఉన్న ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాల్లో మాలలకే అవకాశం ఇవ్వాలని కోరారు. జనరల్ నియోజకవర్గాల్లోనూ సీట్లు కేటాయించాలని అన్నారు. మాలలకు నష్టం చేస్తే సహించేది లేదని అన్నారు. జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. మార్చి 3న బాపట్లలో జరిగే మాలల సింహగర్జనకు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు, నాగయ్య, పులి వికాస్, నల్లగొండ్ల శ్రీనివాసరావు, అంకమ్మరావు, హనుమంతరావు, గురవయ్య, శ్రీనివాసరావు, పూర్ణ, గోగుల కోటేశ్వరరావు, అంకమ్మరావు, అంజయ్య, నారాయణ పాల్గొన్నారు.

మాలల సమావేశంలో మల్లెల వెంకట్రావు

గ్రావెల్ అక్రమ తవ్వకాలను అడ్డుకోండి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అనుమతి లేకుండా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు నిర్వహిస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలంటూ బొబ్బేపల్లి సర్పంచ్ తాళ్లూరి లావణ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. తమ గ్రామంలోని 387/సి 11సర్వే నంబర్లో ఉన్న 356ఎకరాల కొండ భూమిలో అధికార పార్టీ అండతో అనుమతి లేని ప్రాంతంలో చీరాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధికి చెందిన వ్యక్తులు అక్రమంగా తవ్వకాలు చేశారని ఆరోపించారు. గత వారం రోజులుగా మారిన రాజకీయ నేపథ్యంలో అదే గుత్తేదారులు తిరిగి కొండ మట్టి తవ్వకాలను తమ ఆధీనంలోకి తీసుకొని యథేచ్ఛగా తిరిగి తవ్వకాలు ప్రారంభించడంతో గ్రామస్తులు ఆందోళన బాట పట్టారు. బారీ వాహనాలు తిరిగి రోడ్లు ధ్వంసం కావడమే కాకుండా ఎర్ర మట్టి తరలిస్తున్న టిప్పర్ లారీలు ప్రమాద భరితంగా వెళుతుండటంతో ప్రజల ప్రాణాలకు భద్రతా లేకుండా పోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి తీసుకున్న ప్రాంతంలో కాకుండా అనుమతి లేని ప్రాంతంలో విచ్చలవిడిగా గ్రావెల్ తవ్వకాలు చేస్తూ పరిమితికి మించి గ్రావెల్‌ను తరలిస్తున్నారని ఆరోపించారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు లేవని పేర్కొన్నారు. పంచాయతీకి ఎలాంటి ఆదాయం లేని కొండ మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని గతేడాది జూన్‌లోనే పంచాయతీ తీర్మానం చేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రావెల్ అక్రమ తవ్వకాలను నిలిపి వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో రానున్న సాధారణ ఎన్నికలను తాము బహిష్కరిస్తామని హెచ్చరించారు. తహశీల్దారు కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.

నిరసన వ్యక్తం చేస్తున్న బొబ్బేపల్లి గ్రామస్థులు

చంద్రబాబుతోనే అభివృద్ధి, సంక్షేమం

ప్రజాశక్తి - బాపట్ల

చంద్రబాబు అధికారానికి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అమలౌతాయని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండలంలోని ఆసోదివారిపాలెంలో ఇంటింటికి టిడిపి, జనసేన జనం బాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మహిళలకు చీర, సంచి, కరపత్రం అందజేశారు. బాపట్ల అభివృద్ధికి రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు.

ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో నరేంద్రవర్మ

వెనుక నుండి లారీని ఢీకొన్న కారు

ప్రజాశక్తి - పంగులూరు

మిరపకాయల లోడుతో వెళుతున్న అశోక్ లేలాండ్ లారీని వెనకవైపు నుంచి వస్తున్న కారు అతివేగంగా వచ్చి ఢీకొన్న సంఘటన గురువారం అర్ధరాత్రి 1:40 గంటల సమయంలో మండలంలోని జాగర్లమూడి వారిపాలెం వద్ద జాతీయ రహదారి ఫ్లై ఓవర్‌పై జరిగింది. ప్రమాదంలో కారులో ఉన్న ఒక వ్యక్తికి చిన్న గాయాలు అవటంతో అతనిని హైవే అంబులెన్స్‌లో అద్దంకి ప్రభుత్వ హాస్పిటలకు తరలించారు. ఒంగోలు వైపు నుండి మిర్చి లోడుతో అశోక్ లైలాండ్ వాహనం గుంటూరు వైపు వెళుతుంది. జాగర్లమూడి వారి పాలెం ఫ్లైఓవర్ మీదకు వచ్చే సమయంలో ఒంగోలు వైపు నుండి విజయవాడ వైపు వెళ్లే కారు అదే రూటులో అతివేగంగా వచ్చి మిర్చి వాహనంను వెనకవైపు నుండి ఢీకొంది. ప్రమాద సమయంలో కారులో నలుగురు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. అయితే కారు ముందు భాగం నుజ్జునుజ్జైనప్పటికీ ప్రమాదం జరిగినప్పుడు ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న రేణింగవరం ఎస్ఐ చంద్రశేఖర్ మేదరమెట్ల స్టేషన్‌కు తెలిపారు. వెంటనే భారీ క్రేన్ తీసుకొచ్చి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా దెబ్బతిన్న కారును ఫ్లైఓవర్ బ్రిడ్జి కిందకు దించారు.

క్రేన్‌తో తొలగిస్తున్న దృశ్యం

వివాహ వేడుకల్లో పాల్గొన్న అశోక్ బాబు

వివాహ వేడుకల్లో అశోక్ బాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సంగాభతుని శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకల్లో వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు శుక్రవారం పాల్గొన్నారు. నియోజకవర్గంలోనే నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండటమే కాక నిరంతరం ఏదో మండలంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలను ఎప్పటికప్పుడు కలుసుకుని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు అశోక్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి ,మండల ఉపాధ్యక్షులు పిచ్చయ్య శాస్త్రి, రాజి మండల కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు సూరేపల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు (చిన్న బుజ్జి), మాజీ ఎంపీపీ కవుతరపు విజయలక్ష్మి,నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ, హేమ సుందర్ రావు, తులసి రంగారావు, తదితరులు ఉన్నారు.

రైతులపై కాల్పులకు నిరసన

ప్రజాశక్తి - చీరాల

ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు చేస్తున్న నిరవధిక నిరసనలపై భాష్ప వాయువు, రబ్బర్ బుల్లెట్ల, వాటర్ కానెన్స్ ప్రయోగించడం దారుణమైన విషయమని ఎఐటీయుసి జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. స్థానిక ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. రబ్బర్ బుల్లెట్లు తగిలి యువరైతు శుభ కరణ్ చనిపోయాడని అన్నారు. ఈరోజు రైతులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బ్లాక్ డేగా పరిగణిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మేడ వెంకట్రావు, ఊటుకూరి వెంకటేశ్వర్లు, నల్లబోతుల మోహన్ కుమార్ ధర్మా, అచ్యుతుని బాబూరావు పాల్గొన్నారు.

సిఎం జగన్ ఏకపాత్రాభినయం

- నేనే రాజు..నేనే మంత్రి అన్నట్లుగానే..
- 'బాలినేని' పేరు కూడా ప్రస్తావించని వైనం
- ఇద్దరు ఎస్సీ మంత్రులున్నా వారి పరిస్థితీ అదే..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సిఎం జగన్ ఒంగోలు సభలో అంతా ఏకపాత్రాభినయం చేశారనే చర్చ సాగుతోంది. ఇంకా చెప్పాలంటే నేనే రాజు.. నేనే మంత్రి అన్నట్లుగానే నడిచారు. మిగతా వాళ్లదేమీ లేదన్నట్లుగా వ్యవహరించడం చర్చకు తావిస్తోంది. మీకు మంచి జరిగిందనిపిస్తే మీ బిడ్డకు తోడుగా ఉండాలని కోరారు. దళారులను, బ్రోకర్లను నమ్ముకోలేదని వ్యాఖ్యానించారు. సభలో గంట పాటు సాగిన ఆయన ప్రసంగమంతా స్క్రిప్ట్‌లో ఏముందో అదే చదివినట్లు కనిపించింది. సభకు హాజరైన జనాన్ని చూసి స్పందించో లేక ఉప్పొంగో ఉపన్యాసం చేసినట్లు కనిపించలేదు. పైగా ఉపన్యాసంలో పస లేదు. సభికుల నుంచి స్పందన కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఇక సభలో జిల్లా నేతలకు ప్రాధాన్యత లేదు. 21 వేల మందికి ఇళ్ల పట్టాల హక్కుపత్రాల పంపిణీ పేరుతో భారీ సభ ఏర్పాటు చేశారు. ఇతర జిల్లాల నుంచీ ఆర్టీసీ బస్సులు తెచ్చి డివిజన్ల నుంచి మహిళలను భారీగా తరలించారు. వీరంతా ఒంగోలు నియోజకవర్గంలోని లబ్ధిదారులే. వీరికి ఏమి సందేశం ఇవ్వాలన్నది కూడా సిఎం జగన్ మరిచారనే చర్చ సాగుతోంది. పట్టాల పంపిణీ కోసం గట్టిగా పట్టుబట్టిన మాజీ మంత్రి బాలినేని పేరు కూడా సభలో ప్రస్తావించలేదు. ఆయన పేరును కూడా ఉచ్చరించలేదు. మళ్లీ ఎన్నికల్లో బాలినేనిని గెలిపించాలనే మాట కూడా సిఎం జగన్ నోట రాలేదు. మీ ఇంటిలో మంచి జరిగితే మీ బిడ్డకు తోడుగా ఉండాలని కోరారు. అంటే జిల్లాలో ఎమ్మెల్యేలు అవసరం లేదా? ఇక్కడ నేతలు గెలవకుండా సిఎం అవుతారా? ఆయన పాత్రతోనే ఎన్నికల్లో గెలుపు సిద్ధిస్తుందా? అన్నదీ పార్టీ వర్గాల్లో అంతర్లీనంగా చర్చ సాగుతోంది. సభలో పది మందికి పట్టాలు ఇస్తే అవన్నీ ఆయన చేతులమీదుగానే ఇచ్చారు. పక్కనే ఉన్న మాజీ మంత్రి బాలినేనితో కనీసం ఒక్క లబ్దిదారునికి కూడా ఇప్పించలేదు. ముందుగా లబ్ధిదారులు మాట్లాడుతూ బాలినేని కృషిని ఎంతోకొంత శ్లాఘించారు. సిఎం జగన్ సహజంగానే తన ఉపన్యాసం చివరిలోనైనా బాలినేని గురించి రెండు మాటలు మాట్లాడతారని భావించినా జరగలేదు. బాలినేని ముఖంలో నిర్వేదం కనిపించింది. ఇక ఇద్దరు దళిత మంత్రులు ఉన్నారు. వారి పరిస్థితి కూడా ఇదే. వారికి మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదు. ఇద్దరూ వేదికపై అలాగే కూర్చుండిపోయారు. ఎంపీ మాగుంటశ్రీనివాసులరెడ్డి సభకు దూరంగా ఉన్నారు. ఆయనకు ఆహ్వానమేలేదని సమాచారం. అందుకే మాగుంటతో పాటు ఆయన అనుచరులు కూడా వెళ్లలేదు. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కూడా రాలేదు. సిఎం వేదికపై నుంచి కిందకు వచ్చాక తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నగరానికి చెందిన కార్పొరేటర్లు, డివిజన్ బాధ్యులు, వివిధ హోదాల్లో ఉన్న నేతలతో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

గ్రూప్-2 పరీక్షలను

పకడ్బందీగా నిర్వహించండి

జేసీ గోపాలకృష్ణ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఈ నెల 25న జరగనున్న గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో గ్రూప్- 2 పరీక్షల ఏర్పాట్లపై రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లతో పరీక్షా నిర్వహణ, నిబంధనలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రూట్ అధికారులు ముందు రోజే వారి రూట్లను తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10.30 నుండి 1 గంట వరకు జరుగుతుందని, జిల్లాలో 49 కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. 49 కేంద్రాలకు గానూ 15 రూట్లుగా విభజించి 15 మంది జిల్లా అధికారులను రూట్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. వీరితో పాటు లైజన్ అధికారులుగా తహశీల్దార్లను నియమించామని తెలిపారు. పరీక్షా పత్రాలు తీసుకున్న దగ్గర నుండి పరీక్ష అనంతరం ఆన్సర్ పేపర్లను సబ్మిట్ చేసే వరకూ చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పేపర్లు తీసుకునేటప్పుడు వెన్యూ కోడ్ సరి చూసుకోవాలని, పరీక్షకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదువుకోవాలని తెలిపారు. అదే విధంగా లైజన్ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, సీటింగ్ ఏర్పాట్లు, తాగు నీటి సదుపాయం, మహిళలకు, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్లు ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత 1 గంటకే అభ్యర్థులను బయటకు విడిచిపెట్టాలని సూచించారు. పరీక్ష హాల్ లో ప్రతి రూమ్ వద్ద అభ్యర్థుల నెంబర్లను ప్రదర్శించాలని, రూమ్‌లను చూపేలా డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రూమ్ ప్లాన్‌లో ఏపిపిఎస్‌సి ఇచ్చిన నమూనానే పాటించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు వెంటనే ఇన్విజిలేటర్లతో సమావేశం ఏర్పాటు చేసి నిబంధనలను వివరించాలన్నారు. అత్యవసర చికిత్స కోసం వైద్య సేవలను ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వికలాంగులు, గర్భిణీలకు వీలున్నంత వరకు గ్రౌండ్ ఫ్లోర్‌లోనే ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలలో ప్రతి విషయాన్నీ స్పష్టంగా చదువుకొని నిబంధనలను అనుసరిస్తూ విజయవంతంగా నిర్వహించాలని కోరారు. సమావేశంలో ఏపిపిఎస్‌సి అసిస్టెంట్ సెక్రటరీ రాజగోపాల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సముద్ర వేటకు వెళితే..

బోటంతా ఖానాగంత చేపలే..

- నాడు రూ.120..
- నేడు రూ.80 మాత్రమే..
- ఈ సీజన్ ఇలాగే అంటున్న మత్స్యకారులు
- గిట్టుబాటు లేదని ఆవేదన

ఖానాగంతలను టబ్బుల్లో తీసుకుపోతున్న దృశ్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ

సముద్రంలో వేటకు వెళితే మత్స్యకారుల బోట్లంతా ఖానా గంతల చేపలే పడుతున్నాయి. ఎంత వేట చేసినా మరో రకం చేప పడని పరిస్థితి ఉంది. ఈ సీజన్ అంత ఇలాగే ఉంటుందని మత్స్యకారులు చెబుతున్నారు. సీజన్‌ను బట్టి ఆ చేపలు పడుతూ ఉంటాయని, అవి ఒక్కోసారి మార్కెట్లో మంచి ధర ఉంటుందని మరోసారి మార్కెట్లో అతి తక్కువ ధర కూడా వస్తుందని అంటున్నారు. ఈ సీజన్లో పడే అధికంగా ఖానా గంతల చేపలేనని చెబుతున్నారు. ఈ చేపలకు మన రాష్ట్రం కంటే ఇతర రాష్ట్రాల్లో ధరలు ఉంటాయి. మత్స్యకారుల వద్ద కొనుగోలు చేసుకుని వ్యాపారులు ఈ చేపలను చెన్నై, కేరళ రాష్ట్రాలకు లారీల ద్వారా తరలిస్తుంటారు. అయితే గతంలో ఈ చేపలు 120 రూపాయలు ఉండేవి. కొంచెం ధర గిట్టుబాటుగా ఉండేది. అయితే ఈ సంవత్సరం ఖర్చులు పెరిగినప్పటికీ ధరలో తేడాలు ఉన్నాయన్నారు. కేవలం 80 రూపాయలకే కేజీని కొనుగోలు చేసుకుని వ్యాపారులు తీసుకుపోతున్నారన్నారు. అయితే సీజన్ కావడంతో వేటకు వెళితే ఇవి తప్ప మరొక చేప పడకపోవడంతో నష్టమైన అలాగే కొనసాగిస్తున్నామంటున్నారు మత్స్యకారులు. తెల్లవారుజామున వేటకు వెళితే 10 కిలోమీటర్లు దాటిపోయినప్పటికీ సముద్రంలో ఖానా గంతులు చేపలు తప్ప మిగతా చేపలు ఏమీ పడటం లేదని. అందువల్ల నష్టాలు వచ్చినా ప్రతిరోజూ వేటను కొనసాగిస్తున్నామంటున్నారు. సముద్రం వేటకు వెళ్లి 10 గంటలకల్లా ఒడ్డుకు వస్తే వ్యాపారులు అక్కడికే వచ్చి కొనుగోలు చేసుకుని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని చెబుతున్నారు. ఈ సీజన్లో ఖానాగంతలు చేపలకు ఇతర రాష్ట్రాల్లో గిరాకీ ఉండడంతో మన రాష్ట్రంలో ఎక్కువగా పడే ఈ చేపలు ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటారు. మార్చి చివరి వరకు ఈ ఖానాగంతలే అధికంగా పడతాయని మత్స్యకారులు చెబుతున్నారు. పెరిగిన డీజిల్ ధరలకు అనుగుణంగా వ్యాపారులు కూడా చేపల ధరలు పెంచటం లేదు. ఈ సీజన్ పోతే రొయ్యలు పడేటప్పుడు పండు చేప, వంజరం అలాంటి చేపలు పడతాయని అప్పుడు ధరలు కూడా ఉంటాయని చెబుతున్నారు.

'అంగన్‌వాడీ'ల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఒంగోలు అర్బన్ ప్రాజెక్టు నూతన కమిటీని 31 మందితో ఎంపిక చేశారు. శుక్రవారం స్థానిక ఎల్‌బిజి భవన్‌లో జరిగిన ఒంగోలు అర్బన్ ప్రాజెక్టు మహాసభలో 11 మంది ఆఫీసు బేరర్లుగా, 20 మంది నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. యూనియన్ అర్బన్ ప్రాజెక్టు నూతన కార్యదర్శిగా కె.ఎమీమా, అధ్యక్షులుగా ఏ.పద్మ, కోశాధికారిగా సుబ్బమ్మ, గౌరవాధ్యక్షులుగా టి.మహేష్, సహాయ కార్యదర్శులుగా పి.ప్రశాంత్‌కుమారి, ఏ.సంధ్యారాణి కృష్ణ, పి.నిర్మలాదేవి, ఉపాధ్యక్షులుగా సిహెచ్.జ్యోతి, కె.శోభారాణి, సిహెచ్.రాజేశ్వరి, డి.సాయిప్రియని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహాసభ కొన్ని తీర్మానాలను ఆమోదించింది. అంగన్‌వాడీ వర్కర్స్‌పై పని భారం తగ్గించాలని, అన్ని యాప్‌లూ రద్దుచేసి, ఒకే యాప్ ద్వారా పని చేయించాలని, ఒంగోలు అర్బన్ ప్రాజెక్టులో 2008వ సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న టిఏలు వెంటనే విడుదల చేయాలని, అర్హత కలిగిన హెల్పర్స్‌కు ప్రమోషన్లు వెంటనే అమలు చేయాలని, సమ్మెకాలపు 42 రోజులకి వేతనాల జీఓను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని మహాసభలో తీర్మానించారు. మహాసభలో సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, రానున్న రోజుల్లో జరిగే పోరాటాలకు అందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పైసా ఖర్చు లేకుండా

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్: కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా రిజిస్ట్రేషన్ ఖర్చు లేకుండా నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం ద్వారా ఇళ్ల పట్టాలు అందజేయడం చారిత్రాత్మక నిర్ణయం అని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా అభివర్ణించారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో ఎన్. అగ్రహారంలో శుక్రవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. అందులో భాగంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లాలో జగనన్న కాలనీలో నివేశన స్థలాలు ఇచ్చిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సొంత ఆస్తిగా నివేశన స్థలంపై పూర్తి హక్కు కల్పించారని, లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో 48 వేల మందికి రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను అందజేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు తమకు ఇచ్చిన పట్టాలను సచివాలయ కేంద్రాల నుంచి వెంటనే పొంది గృహాలు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, బాపట్ల ఆర్డీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లపట్టాలను అందజేస్తున్న కలెక్టర్

నేడు కార్పొరేషన్ అత్యవసర సమావేశం

చేసిన పనులు ఆమోదించుకునేందుకేనా...?

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం మధ్యాహ్నం 3గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మేయర్ గంగాడ సుజాత శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సభ్యులంతా హాజరు కావాలని కోరారు.

నవరత్నాలు...పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఒంగోలు నగరంలో 21వేల మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. ఎన్ అగ్రహారం, వెంగముక్కపాలెం సమీపంలో లే అవుట్‌లు ఏర్పాటు చేసి, లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతులుమీదుగా శుక్రవారం పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఇళ్ల పట్టాలు పంపిణీ కోసం సేకరించిన భూముల్లో లే అవుట్లు అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.21కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ నిధులకు సంబంధించి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే అధికారులు ఆగమేఘాలమీద ఖర్చుచేశారు. ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో ఏదైనా అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలంటే ముందుగా కౌన్సిల్ అనుమతి తీసుకోవాలి, తరువాత టెండర్లు పిలిచి, నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలి. అదేమి లేకుండా మేయర్ ముందస్తు అనుమతి పేరుతో లే అవుట్‌లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. చేసిన పనులకు ఆమోదం తీసుకునేందుకు శనివారం కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారని సమాచారం. మొత్తం సుమారు 20 అంశాలతో అత్యవసర సమావేశానికి అజెండాను తయారు చేయగా అందులో దాదాపు 15పనులు ఇళ్ల పట్టాల లే అవుట్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి చేపట్టిన పనులకు ఆమోదం కోరుతూ పొందు పరిచినవే ఉన్నాయని తెలిసింది. అయితే దీనిమీద ప్రతిపక్షాలు పలు విమర్శలు గుప్పిస్తున్నాయి. నిబంధనలు తుంగలో తొక్కి లే అవుట్‌ల అభివృద్ధి పనులు చేపట్టారని ప్రతిపక్ష కార్పొరేటర్లు విమర్శిస్తున్నారు. చేసిన పనులకు ఆమోదం తెలపాలని కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం ఏంటని వారు విమర్శిస్తున్నారు.